ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు
దినపత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికతోపాటు 18 పైసలు)

| | నెలకు చందా | మకు చందా |
|---|---|---|
| పట్టణములకు — | రు. 02—80 | 70—00 |
| పల్లె పట్టణములకు— | రు. 3.1—40 | 35—00 |
| మారుమూల పల్లెలకు— | రు. 16—20 | 18—00 |
| 1 నెలకు — | రు. 5—40 | — |

ఉదయం
విజయవాడ
గురువారం
6—6—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 4
వెల : 18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యం పొందండి
నరముల బలహీనతకు ప్రత్యేక గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పెండ్లి కుందు— పెండ్లి తర్వాత సంప్రదించండి డా॥ రాయ్, గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధీనగరం, విజయవాడ— 3. ఫోన్ : 74658.
సంప్రతించు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు
(ఆదివారముకూడా అనుప్రతి పనిచేయును)

# రాష్ట్రపతి ఎన్నిక నిర్ణీత తేదీకి విధిగా జరగాలి: సుప్రీం కోర్టు సలహా

న్యూఢిల్లీ, జూన్ 5: అసెంబ్లీ 24 వ తేదీ శ్రీ వి. వి. గిరి పదవీ కాలం పూర్తి కాకముందే రాష్ట్రపతి పదవి ఎన్నిక జరిపించేందుకు ప్రభుత్వానికి వీలు సుప్రీం కోర్టు ఆదేశించి అభిప్రాయపడింది.

మేఘాలయ శాసనసభ రద్దు అయినప్పటికీ రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిపి తీరవలసిందే అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ప్రత్యేక ధర్మాసనం సలహా కోర్టుకు ఆదేశించి అభిప్రాయపడింది.

రాజ్యాంగంలోని 143 (1) అధికరణం క్రింద రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకోవడానికి నివేదించిన అంశాలపై ఈ ప్రత్యేక ధర్మాసనం వ్యక్తం చేసిన 27 పుటల అభిప్రాయాన్ని ప్రధాన న్యాయమూర్తి పదేపదే వినిపించారు.

మణిపూర్ శాసనసభ రద్దు కావడం వల్ల లెజిస్లేటివ్ కౌన్సిల్ కాలేజీ చెల్లబాటుకు విఘాతం కలుగుతుందా? అన్న విషయమై పార్లమెంటు తీర్మానం, తెలుగు కూడా తెలిపిన వాగ్వివాదం దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యపై సుప్రీం కోర్టు అభిప్రాయం కోరింది.

రాష్ట్రపతి పంపిన పత్రం ఆరు అంశాలపై సుప్రీం కోర్టు అభిప్రాయం కోరింది. ఏ రాష్ట్ర శాసనసభ లేదా శాసనసభలు రద్దు అయినప్పటికీ, పదవి విరమణ చేయనున్న రాష్ట్రపతి పదవీకాలం పూర్తి కాకముందే రాష్ట్రపతి పదవికి తప్పనిసరిగా ఎన్నికలు జరపాలా? లేక శాసనసభ లేదా శాసనసభలు రద్దు అయిఉండటం వల్ల రాష్ట్రపతిపదవికి ఎన్నికలు జరిపేందుకు అవరోధం కలుగుతుందా? అని సుప్రీం కోర్టును ఇదమిత్థంగా అడగటం జరిగింది.

ఒక రాష్ట్ర శాసనసభ రద్దయి ఉన్నప్పటికీ రాష్ట్రపతి పదవీకాలం పూర్తి కాకమునుపే రాష్ట్రపతి పదవికి తప్పనిసరిగా ఎన్నికలు జరపాలని సుప్రీం ప్రత్యేక ధర్మాసనం అభిప్రాయపడింది.

ప్రత్యేక ధర్మాసనం ఈ దిగువ అంశాలపై ఏలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడానికి నిరాకరించింది. (1) ఒక రాష్ట్ర శాసనసభ లేదా శాసనసభలను ద్రోహ బుద్ధితో రద్దు పరచడం (2) సరయైన వ్యవధిలో ఎన్నికలు జరిపించడానికి ద్రోహ బుద్ధితో నిరాకరించడం ఈ రెండు విషయాలు అభిప్రాయానికై నివేదించబడిన ప్రస్తుత పరిశీలనాంశాలనుంచి ఉత్పన్నం కాలేదని కోర్టు తెల్పింది. (3) రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిగే ముందు పెక్కు శాసనసభల రద్దు వల్ల కలిగే ప్రభావం.

ఒక రాష్ట్ర శాసనసభ రద్దు కావడంవల్ల ఎలెక్టరల్ కాలేజి చెల్లబాటుకు విఘాతం కలుగదని కోర్టు అభిప్రాయపడింది.

పదవీవిరమణం చేయనున్న రాష్ట్రపతి పదవీకాలం పూర్తి కాకమునుపే రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిపి తీరవలసిందేనని ప్రత్యేక ధర్మాసనం స్పష్టం చేసింది.

రాష్ట్రపతి ఎన్నికకు కాలపరిమితి తోకూడిన కార్యక్రమానికి సంబంధించి రాజ్యాంగంలో గల అధికరణం తప్పనిసరిగా పాటించవలసిన అధికరణమని కోర్టు వివరించింది.

రాష్ట్రపతి ఎన్నిక సమయానికి ఒక రాష్ట్ర శాసనసభ రద్దయినప్పటికీ పదవీ విరమణ చేయనున్న రాష్ట్రపతి పదవీ కాలం పూర్తి కాక మునుపే ఆ పదవికి ఎన్నిక జరిపితీరుల సిందేనని ప్రత్యేక ధర్మాసనం తెల్పింది.

"పెక్కు శాసనసభలు రద్దయినప్పుడు ఏమి చెయ్యాలి అనే విషయంలో మేము ఏ అభిప్రాయం వ్యక్తం చేయడం లేదు" అని వివరించింది.

రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలో అన్ని శాసనసభల సభ్యులు పాల్గొనడం ఆదర్శ ప్రాయమైన విషయమనీ, అయితే అది ఆచరణసాధ్యం కాదనీ ప్రత్యేక ధర్మాసనం అభిప్రాయపడింది.

రాష్ట్రపతికి ఎలాంటి అభిప్రాయం చెప్పడానికి కోర్టు నిరాకరించాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ చేసిన వాదాన్ని ప్రత్యేక ధర్మాసనం ఆమోదించలేదు.

రాష్ట్రపతి పదవీకాలం పూర్తి కావడం వల్ల ఏర్పడే ఖాళీని భర్తీ చేయడానికి ఎన్నిక జరుగవలసిన రోజుకు పార్లమెంటు ఉభయ సభలలోనూ రాష్ట్రాల శాసనసభలలోను ఉన్న ఎన్నికైన సభ్యులే ఎలెక్టరల్ కాలేజీలో ఉంటారని కోర్టు తెల్పింది.

## స్వల్ప వ్యవధిలో అభిప్రాయ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 5 : సుప్రీం కోర్టు ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారంపై ఏకగ్రీవమయిన తన అభిప్రాయాన్ని స్వల్ప వ్యవధిలో అంటే వివరణ పూర్తి అయిన మీమట నాలుగురోజులకే ప్రకటించింది. వివరణ మే 31 న పూర్తి అయింది.

వివరణ కూడా మొదట నిర్ణయించిన విధంగా 8 రోజులు కాకుండా అయిదురోజులలోనేముగించారు. భారత అటార్నీ జనరల్, భారత ఎన్నికల సంఘం, ఆరు రాష్ట్రాల ప్రతినిధులు, నాలుగు రాజకీయ పక్షాల ప్రతినిధులు ఈ వివరణ సమయంలో తమ వాదాలను విన్పించారు.

ఏడుగురు న్యాయమూర్తులు గల ప్రత్యేక ధర్మాసనం "అభిప్రాయం" 27 పుటలు వున్నది.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత సుప్రీంకోర్టు యిచ్చిన సలహాలలో ఇది ఆరవది. ఈ అభిప్రాయ నివేదికను న్యాయస్థానంలో చదవడానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రేకు 50 నిముషాలు పట్టింది.

—:o:—

## రాష్ట్రపతి ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, జూన్ 5 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి భూటాన్‌నుంచి నేడిచ్చటికి తిరిగి వచ్చారు.

తింపూ, జూన్ 5 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, శ్రీమతి సరస్వతిబాయ్ గిరి భూటాన్‌లో నాలుగురోజుల పర్యటనను ముగించుకొని హసిమకా మీదుగా నేడు. న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

కేంద్ర రేడియో సమాచార శాఖామంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ప్రభృతులు కూడా రాష్ట్రపతి వెంటవున్నారు.

బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహ్మదుల్లా కూడా నేడు స్వదేశానికి బయల్దేరి వెళ్లారు. భారతరాష్ట్రపతికి బంగ్లాదేశ్ అధ్యక్షునికి లిమితింగ్ స్టేడియంలో భూటాన్‌రాజు జిగ్మేసింగ్యే వాంగ్‌చుక్, రాజమాత భూటాన్ రాచ కుటుంబ సభ్యులు మంత్రులు సీనియర్ అధికారులు ఘనమయిన వీడ్కోలు యిచ్చారు.




# బీహార్ అసెంబ్లీలో గందరగోళం

న్యూఢిల్లీ, జూన్ 5 : బీహార్ శాసనసభ రద్దుకావాలని విద్యార్థులు, యువకులు, సి. పి. ఐ. మినహా ప్రతిపక్షాలు కోరుతున్న సమయంలో శాసన సభ నేటి ఉదయం 11 గంటలకు సమావేశమయింది. శాసనసభ సమావేశం ప్రారంభం అయిన క్షణంనుంచీ సభలో గందరగోళం ప్రారంభమైంది.

విద్యార్థులు, యువకులు మార్చి 18 న శాసనసభను ముట్టడి చేయడంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అల్లర్లు, గందరగోళం జరిగాయి. ఏప్రిల్ 8 న శాసనసభ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు.

నేడు సభాపతి శ్రీ హరినాథ్ మిశ్రా సభ్యులకు స్వాగతం చెప్పుతుండగా, ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ బాబూలాల్‌శాస్త్రి లేచి, పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ నారాయణ్‌ను నిర్బంధించిన సమస్యను ప్రస్తావించారు. అయితే అంతలోనే గందరగోళం జరగడంతో ఆయన మాటలు వినవడలేదు.

అంత, శ్రీ శాస్త్రి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ సభాపతికి పంపిన లేఖను గట్టిగా చదివారు. కూర్చోవలసినదిగా సభాపతి ఎన్నిసార్లు కోరినప్పటికీ, సభ్యుడు వాకౌట్ చేశాడు.

నేడు శాసనసభకు గైర్‌హాజరయిన ప్రముఖ వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా. శాసనసభ రద్దును సమర్థిస్తూ శాసన సభ్యత్వానికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన ఏకైక కాంగ్రెస్‌వాది ఈయన. సభకు రానివారిలో మరో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరి ఠాకూర్, జనసంఘవర్గం నాయకుడు శ్రీ బిజయ్‌కుమార్‌మిశ్రా, మాజీ సభాపతి శ్రీధనిక్‌లాల్ మండల్, ఉన్నారు. వీరంతా శాసన సభ్యత్వాలకు రాజీనామాఇచ్చారు. సంస్థా కాంగ్రెస్‌వర్గం నాయకుడు సర్దార్ హరిహర్ ప్రసాద్ సిన్హా రాజీనామా ఇవ్వనప్పటికీ, సమావేశానికి రాలేదు.

## రామకృష్ణ మఠం

తిరువేంద్రం, జూన్ 5: రామకృష్ణమఠం వారు రాజకీయాలలో పాల్గొనడంవల్లనే వారి కృషి ఫలప్రదం అవుతుందని కేరళ గవర్నరు శ్రీ వాంచూ స్థానిక శ్రీ రామకృష్ణ ఆశ్రమ అనుప్రతి క్లినిక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. మానవసేవకు ఆ మఠం వారు ప్రాధాన్యత ఇస్తారు కనకనే దేశ ప్రజల ప్రేమాభిమానాలను వారు చూరగొనగలిగారన్నారు.

ఎట్టియాపురం, జూన్ 5 : మౌలిల్‌పట్టి తాలూకాలో శైస్పెన్సులు లేకుండా వున్న వేరు పెనగనూని, వేరు పెనగసిండి, వండ్లుమొత్తం రెండులక్షల కిమ్మతుగల్గనానిని పోలీసులు స్వాధీన పరచుకున్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా అన్ని తాలూకా కేంద్రాలలో ఈ ఏడాదిలో సూపర్ బజార్‌ల ఏర్పాటు

("స్వకీయ విలేఖరి")

ఏలూరు, జూన్ 5 : ఏలూరులో సూపర్ బజార్ "మమత"కు నేడు శ్రీమతి నిర్మల కుమారస్వామిరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీ కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ, వినిమయ వస్తువుల ధరల స్థిరీకరణకు వినిమయ దారుల సహకార సంఘాలు ఎంతో ఉపకరించగలవన్నారు. భీమవరం, తణుకులలో కూడా త్వరలోనే సూపర్‌బజార్‌లను నెలకొల్పడం జరుగుతుందని ఆయన వెల్లడిస్తూ పశ్చిమగోదావరిజిల్లాలోని ఇతర తాలూకా కేంద్ర కార్యాలయాలలో ఈ ఏడాది సూపర్ బజారులు ఏర్పాటు కాగలవన్నారు.

ఇక్కడ సూపర్‌బజార్‌ను ఆంధ్రప్రదేశ్ వినిమయదారుల సహకారస్టోర్స్ సమాఖ్య ఆధ్వర్యంలో రు. 2 లక్షలు ఖర్చుతో ఏర్పాటు చేశారు.

## రాజాజీకి ఉపరాష్ట్రపతి జోహార్లు

మద్రాసు, జూన్ 5 : కీర్తిశేషులు రాజగోపాలాచారి భారతీయ సంస్కృతికి నిజమైన ప్రతినిధులలో ఒకరని ఉప రాష్ట్రపతి శ్రీ పాటక్ నేడు పేర్కొన్నారు.

సాంఘిక సేవా సంస్థ అయిన మైలాపూర్ అకాడమీలో రాజాజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆయన వ్యక్తిత్వం ఉజ్జ్వలమైనదని, కర్తవ్యదీక్షతో ఆయన ప్రజాసేవ చేశారని శ్రీ పాటక్ జోహార్లర్పించారు.

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా మాట్లాడుతూ, శ్రీ రాజగోపాలాచారి రాజనీతిజ్ఞుడు, నిర్మాణాత్మకకార్యకర్త అని పేర్కొన్నారు.

రాష్ట్రకార్మిక మంత్రి శ్రీ కె. రాజారామ్, కాంగ్రెసు నాయకుడు శ్రీ భక్తవత్సలం కూడా ప్రసంగించారు.

—:o:—

## బొలీవియాలో తిరుగుబాటు అణచివేత

లాపాజ్, జూన్ 5 : కవచదళం ఒకటి జరిపిన తిరుగుబాటును బొలీవియా ప్రభుత్వం నేటి ఉదయం అణచివేసినదని, పరిస్థితి ప్రస్తుతం అదుపులో వున్నదని ఆంతరంగిక వ్యవహారాలశాఖ ప్రకటించింది.

తిరుగుబాటుదారులు అధ్యక్షుని భవనం ప్రహరీగోడలను టాంకులతోపడగొట్టి భవనంలోకి ప్రవేశించి ప్రభుత్వం ఆజ్మాయిషీని తాను సంపాదించినట్లు రేడియోలో ప్రకటించుకున్నారు. ఆ తర్వాత సైన్యం వచ్చి తిరుగుబాటును అణచివేసింది. బొలీవియా ప్రభుత్వానికి సైన్యం మద్దతు బాగావున్నది.

—:o:—

## పాశ్చాత్యుల ధోరణికి చైనా వంతపాట

టోక్యో, జూన్ 5 : భారత అణుపరిధిపై చైనా బహిరంగంగా ఏ ప్రకటన చేయనప్పటికీ, భారత్ తన సైనిక శక్తికోసరం అధికంగా ఖర్చుచేస్తున్నదన్న పాశ్చాత్యదేశాల ధోరణినే పెకింగ్ కూడ అనుసరిస్తున్నట్లు కనబడుతోంది.

సిన్‌హువా సంస్థికలో యిటీవల ప్రచురితమైన ఒక వ్యాసంలో కొట్టాడి భారతీయులు ఆకలితో మాడిపోతుంటే భారత ప్రభుత్వం మటుకు సైనిక అవసరాలకు భారీగాఖర్చు చేస్తున్నట్లు విమర్శించారు.

కార్యకరాపాలను మరింతగా సమన్వయ పరచేందుకు వాటిని ఒకే అధికార వ్యవస్థ క్రిందకు తీసుకురావాలని కేంద్ర నౌకా విషయాల శాఖ సంకల్పించింది.

కేంద్ర రవాణా విషయాల సహాయమంత్రి శ్రీ ప్రసూన్ ముఖర్జీ పోర్ట్ ట్రస్టింగ్, లండ్ ఇంజినీరింగ్ కంపెనీ సమస్యలను చర్చించి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఘోష్‌తో చర్చిస్తూ ఈ విషయం తెల్పారు.

# గోధుమల కొత్త విధానంవల్ల ప్రతికూల పరిణామాలు

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రభుత్వం ప్రకటించిన గోధుమల కొత్త విధానం వల్ల ధరలు తగ్గడం, వరకు మరింత బాగా లభ్యం కావడం, వినియోగదారునికి మరింత సౌలభ్యం కావడం జరుగక పోగా పరిస్థితి మరింత జటిలమయినట్లు పి. టి. ఐ. వార్తా సంస్థ జరిపిన పరిశీలనలో తేలింది.

దేశమంతటా స్వేచ్ఛా విపణిలో గోధుమల ధరలు కడచిన ఏడాదికన్నా ఎక్కువగా వున్నాయి. గోధుమ పంటలో మిగులు రాష్ట్రాలయిన పంజాబ్, హర్యానా రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్‌లలో ఇంతవరకు మార్కెట్‌కు వచ్చి పంట పరిమాణం, సేకరించబడిన వరకు పరిమాణం గతంతో పోల్చి చూస్తే చాలా తక్కువగా వున్నది.

ఉత్తరప్రదేశ్‌లో మాత్రం గత మూడు నాలుగు రోజులలో ఆకస్మికమయిన మార్పు సంభవించింది. అక్రమ నిల్వలు చేసిన రైతులు వర్తకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కటినమయిన చర్యలు తీసుకొంటున్నది. అక్రమ నిల్వలను వెలికి తీయించేందుకు అపూర్వమయిన రీతితో ఈ చర్యలు అమలు జరుగుతున్నాయి. దీనితో మార్కెట్‌లోకి వచ్చే వరకు పరిమాణం గణనీయంగా పెరగడం ధరలు ఒక్కసారిగా పడిపోవడం తటస్థించింది.

కొత్త గోధుమల విధానం వల్ల ఆశించిన ఫలితాలు చేకూరడం లేదని గమనించిన యు. పి. ప్రభుత్వం టోకు వర్తకుల దగ్గర వుండవలసిన వరకు పరిమాణాన్ని 2 వేల క్వింటాళ్ళ నుంచి వేయి క్వింటాళ్ళకు, చిల్లర వర్తకుల దగ్గర వుండవలసిన వరకు పరిమాణాన్ని 250 క్వింటాళ్ళ నుంచి 100 క్వింటాళ్ళకు తగ్గించి వేసింది. ఏ రైతు కూడా 15 క్వింటాళ్ళను మించిన వరకును దగ్గర పుంచుకోరాదని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్ష విధించింది. 28 మిగులు జిల్లాల మంచి నరకు బయటకు పోకుండా, ఆయకు అంతర్‌జిల్లా రవాణా కూడా జరుగకుండా కట్టుదిట్టాలు చేసింది. పోలీసు దళాలు మేజిస్ట్రేటులు, వైర్‌లెస్ పరికరాలు వున్న జీపులలో ఒక చోటునుంచి మరొక చోటుకు శీఘ్రగతిని తరలి వెడుతూ గోదాములపైనా రైతుల గాదెలపైనా మెరవు దాడులు జరుపుతున్నారు. అధికారులు అక్రమ నిల్వదారులతో చేతులు కలిపినా, అసమర్థంగా కనిపించినా ప్రభుత్వం వారిమీద కూడా తీవ్రమయిన చర్యలు తీసుకుంటున్నది.

గోధుమ సేకరణను ప్రధానంగా అధికార సంస్థలే జరుపుతాయని కూడా యు. పి. ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి జిల్లాకు లక్ష్యాలను నిర్ణయించింది. ప్రయివేటు టోకు వర్తకుల ద్వారా వరకును సేకరించాలన్న కొత్త విధానానికి దీనివల్ల దాదాపు స్వస్తి చెప్పినట్లు అవుతుంది.

యు. పి. విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ సింధే రెండు రోజుల క్రితం మిగతా రాష్ట్రాలకు సలహా యిచ్చారు. గోధుమల సేకరణ కొత్త విధానం వల్ల లాభం లేదని కేంద్రం కూడా గుర్తించినట్లు ఈ సలహా వల్ల భావించవలసి వస్తోంది.

స్వేచ్ఛా విపణిలోగోధుమలధరలు పంజాబ్‌లో ఈ ఏడాది కిలోకు రు. 1.20 కాగా గత ఏడాది 80 పైసలుగా మాత్రమే వున్నది. మధ్యప్రదేశ్‌లో యిప్పుడు రు. 1.82 వరకు వుండగా కడచిన ఏడాది రు. 1.03 గానే వున్నది. గోధుమ పంటలో ప్రథమస్థానం మామ్మన్న పంజాబ్ రాష్ట్రంలో మే 31 వరకు 10 లక్షల కు పైగా టన్నుల గోధుమలు మాత్రమే మార్కెట్‌కు వచ్చాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో 19 లక్షల టన్నుల వరకు వచ్చింది.

# రాష్ట్రానికి తక్కువ ఎరువుల కోటా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5: రైతులకు కార్డుల మీద ఎరువులు సరఫరాచేసే కొత్త పద్ధతి ఈనెల ఒకటవతేదీనుంచి అమలు జరుగుతున్నదని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో బేగంపేట నివాసంలో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రానికి మూడులక్షల టన్నుల ఎరువులు అవసరంకాగా, కేంద్రం ఒకలక్షా ఇరవై వేల టన్నులు కేటాయించిందన్నారు. అదిగాక మరో 30 వేల టన్నులు సరఫరా అవుతాయనుకోగా పదివేల టన్నులే వస్తాయని చెబుతున్నారని వెల్లడించారు.

విదేశాలనుంచి వచ్చే ఎరువులు వ్యవసాయ పరిశ్రమల సంస్థద్వారా సంపకం కాగలవన్నారు. వారు వారి ఏజంట్లను పెట్టుకుంటారని, మండల స్థాయిలో రైతులకు అచ్చే కార్డులపై ఎరువులు సరఫరా అవుతాయన్నారు.

ప్రధాన వస్తువుల ఉత్పత్తిని కొంత సవరించాలని రాష్ట్రం కేంద్రానికి సూచించగా కేంద్రం అంగీకరించలేదని ఉపముఖ్యమంత్రి అన్నారు. అందువల్ల దేశరక్షణ నిబంధనల ననుసరించి ఎరువులను అవసర వస్తువుగా పంపకంచేసే కొత్త ఏర్పాటు చేయబడినదన్నారు.

## సచివాలయ ఉద్యోగులు పనులకు హాజరు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 : సచివాలయ ఉద్యోగిని హింసించారనే ఆరోపణపై రెండు రోజులు విధులకు గైర్‌హాజరైన ప్రభుత్వోద్యోగులు నేడు యథా ప్రకారం పనులలో ప్రవేశించారు.

సచివాలయంలో న్యాయశాఖలోని ఒక ఉద్యోగిని గూర్చి ఇంత గందరగోళం జరిగినా, న్యాయశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి అయిన వారి దృష్టికి న్యాయశాఖ కార్యదర్శిగాని, ప్రధాన కార్యదర్శిగాని ఏమీ తెలియజేయనట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంలో చొరవ తీసుకున్న రవాణా శాఖామంత్రి మట్టుకు ఉపముఖ్యమంత్రి దృష్టికి ఏరోజు కారోజు రెండు రోజులూ జరుగుతున్న వ్యవహారం గురించి తెలియజేస్తూ వచ్చారు. ఈ విషయంలో అధికారికంగా జరగవలసిన దర్యాప్తు ముగుసింది.

## ఇండ్లనుంచి పారిపోయే బాలికలు: నగర పోలీసుల విషమసమస్య

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 5 : ఇండ్లనుంచి పారిపోయే 13—19 ఏండ్ల వయస్సు యువతులు నగర పోలీసులకి ఇటీవల ఒక సమస్యగా తయారైనారు.

అనేక పోలీసుస్టేషన్‌లలో ప్రధానంగా పాతబస్తీ వోల్డ్‌సిటీలో, సైనచెప్పిన వయోవర్గానికి చెందిన బాలికలు అపహరించబడినట్లుగా, లేక జాడతెలియకుండా కనబడకుండా పోయినట్లుగా అనేక ఫిర్యాదులు చేయబడినవి.

అయితే పోలీసువారు దర్యాప్తు కి దిగితే, వేరే రకమైన పరిస్థితి వెల్లడవుతున్నదని ఒక సీనియర్ పోలీసు అధికారి చెప్పారు.

ప్రధానంగా సైదాబాద్ ప్రాంతంలోని పోలీసుస్టేషనులలో యిట్టి ఫిర్యాదులు చేయబడుతున్నవి.

దర్యాప్తు జరిపే ఆఫీసర్లు, ఆ బాలికలు క్షేమంగా వుండడమే కాకుండా, సుఖంగా పెళ్లి చేసుకొని సంసారయాత్ర సాగిస్తూ వుండటం కనుగొని విస్మయులవుతున్నారు. తల్లిదండ్రులకు తమ కుమార్తెలు ఎక్కడ వున్నదీ తెలిసినప్పటికీ, కుటుంబ ప్రతిష్ఠ దెబ్బతింటుందనే భయంతో, తమ పిల్లలు అపహరించబడినట్లుగాని, జాడ కానరాకుండా పోనట్లుగాని, పోలీసులకి రిపోర్టు చేస్తున్నారని ఆ పోలీసు ఆఫీసరు పేర్కొన్నారు.

ఇంటివద్ద శాంతి లేకనో, తమ పట్ల ఆదరం సరిగా లేకనో యీ రెండింటిలో ఏదో ఒక కారణంతో, ఇట్టి యువతులు చాలమంది ఇండ్లనుంచి పారిపోతున్నట్లు దర్యాప్తులవల్ల, పోలీసువారికి అర్థంఅవుతున్నదని ఆయన అన్నారు.

తమ జీవిత భాగస్వామిగా వుండే వ్యక్తిని వారంతటవారే నిర్ణయించుకొనే ప్రవృత్తి లో, వ్యవహరించటానికి వారు సిద్ధం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఇదివరకే ఏ యాదగిరి గుట్టపైనో, లేక నిజాం వ్యవహారాల రిజిస్ట్రార్ ఆఫీసులోనో పెండ్లి చేసుకుంటున్నారు.

ఇప్పుడు కూడా తెలిసిన ఆ బాలికల తల్లిదండ్రులు అత్యవసరపరిస్థితులలో నిర్ణయములు తీసుకొంటూ పోలీసులని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అనేక పోలీసుస్టేషన్‌లలో, ప్రధానంగా పాతబస్తీలో, వారానికి కనీసం ఇటువంటి రెండయినా ఫిర్యాదులు చేస్తున్నారని ఆయన తెలిపారు.

—:o:—

## యు. పి. నుంచి గోధుమల ఎగుమతిపై ఆంక్ష

లక్నో, జూన్ 5 : లక్ష్యంమేరకు ఏడులక్షల టన్నుల గోధుమలను సేకరించేంతవరకు రాష్ట్రంనుంచి ఎట్టి పరిస్థితులలోను గోధుమల ఎగుమతికి అనుమతించబోమని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ గత రాత్రి ఆహార ధాన్యాల వర్తకులకు స్పష్టం చేశారు.

ఏ తేదీలోగా సేకరణ పూర్తి చేయగలరో వర్తకులు తమకు తెలియజేయాలని కూడా ఆయన కోరారు.

ముఖ్యమంత్రి నివాసంలో గతరాత్రి మంత్రివర్గం సమావేశమయినప్పుడు వర్తకులను పిలిపించి శ్రీ బహుగుణ వారికి పై విషయాలను చెప్పారు.

శ్రీవాణి నికేతన్
సూర్యారావుపేట, విజయవాడ-2, ఫోన్:77873, 75229
పునఃప్రారంభము : 10—6—1974
ఇంటర్మీడియేట్ X క్లాసు, మెట్రిక్‌మరియు ప్రీ మెట్రిక్ తరగతులకు శిక్షణఇవ్వబడును.
హాస్టలు వసతి! లేబరేటరీ!!
ప్రిన్సిపాల్ : టి. రంగనాథం, బి. ఎ., బి. యిడి.

శ్రీవాణి బాలవిద్యాలయము
సూర్యారావుపేట, విజయవాడ 2, ఫోన్:73258
పునఃప్రారంభము : 10—6—1974
నర్సరీ, ప్రైమరీ 1, 2, 3, 4, 5 తరగతులకు శిక్షణ ఇవ్వబడును.
హాస్టలు వసతి! బస్సు సౌకర్యము!!
సూపరింటెండెంటు: యన్. సీతారామమ్మ బి.ఎ.యల్.టి. (Retired.R.D.D.P.I.

గమనిక: బి. యిడి., సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులనుండి 20—6—74 లోపుగా అప్లికేషనులు కోరబడుచున్నవి.

## సతీమణిసహా ఐరిష్ ప్రభువు అపహరణ

డబ్లిన్, జూన్ 5: డోనఫిమోర్ ప్రభువును ఆయన భార్యను నేటి తెల్లవారు జామున ముగ్గురు వ్యక్తులు తుపాకులతో బెదిరించి అపహరించుకు పోయారని పోలీసులు తెలియజేశారు.

డోనఫిమోర్ ప్రభువు ఆయన భార్య బర్కర్లండ్‌లోని ప్రాపెర్టెంట్‌లలో ప్రముఖులు. బాగా సంపన్నులు.

తుపాకులు ధరించిన వ్యక్తులు వారిరువురిని కారులో ఎక్కించుకుని అమిత వేగంగా డబ్లిన్‌వైపునకు తీసుకు పోయారని నౌకర్లు చెప్పారు. ఆ వ్యక్తులలో ఒకరు ఉత్తర ఐర్లండ్ యాసతో మాట్లాడినట్లు వారు తెలిపారు.

డోనఫిమోర్ ప్రభువు వయసు 71 సంవత్సరాలు.

ప్రస్తుత యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న జైలులో నిరాహార దీక్ష సాగిస్తున్న ప్రైస్ సోదరీమణులను విడుదల చేయాలని కోరడానికి, ఐరిష్ రిపబ్లికన్ పార్టీ (నిషేధించబడిన పార్టీ) ఆ దంపతులను ప్రతిభువులుగా పట్టుకుని వుండవచ్చునన్న వూహాగానంవెంటనే ప్రారంభమైంది. కిందటి సంవత్సరం లండనులో జరిగిన కార్ బాంబింగ్‌లలో జోక్యం వున్నందుకు గాను ఆ సోదరీమణులు శిక్ష అనుభవిస్తున్నారు.

## పెషావర్ యూనివర్శిటీ

న్యూఢిల్లీ, జూన్ 5 : పెషావర్ యూనివర్శిటీలో పరీక్షలు జరపకుండానే, దాని అనుబంధ కళాశాలల్నించిటి మేధావి సెంపులకు మూసివేసినట్లు, పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. పరీక్షలు వాయిదాకు కారణాలను అది వివరించలేదు.

# ఆంధ్రనుంచి చేనేత వస్త్రాల ఎగుమతి ప్రయత్నాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 : ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు, చేనేత వస్త్రాలకు ఎగుమతి అవకాశాలను గురించి ప్రయత్నాలు జరుపుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. ఆర్. రావు చెప్పారు. ఈ ప్రయత్నాల ఫలితంగా ఈఏడాది కొన్ని ఎగుమతి, కాంట్రాక్టులను ఖరారు చేసుకున్నట్లు చెప్పారు. ఇంతవరకు అమెరికాకు రు. 4 లక్షలు విలువగల ఎగుమతులకు కాంట్రాక్టులపై సంతకాలు జరిగాయి. ఇంలీ, జర్మనీలకు ఎగుమతులు జరిపే విషయమై సంప్రతింపులు సాగిస్తున్నారు.

రాష్ట్రంలోని వివిధ సంస్థలకు పంపిణీకి గాను కేంద్ర ప్రత్తి సంస్థనుంచి సుమారు రు. 110 లక్షల విలువగల ప్రత్తిని తాము కొన్నట్లు ఆయన చెప్పారు.

వ్యవసాయ ఉత్పత్తులలో రాష్ట్రంలో వ్యాపారం చేయడాన్ని గురించి తమ సంస్థ

## గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. విదియ : 1974 వ సం. జూన్ 6 గురువారం
గురు : బ. విదియ : 24.00, మూల : రా. 12.54, వర్జ్యం : ఉ. 7.17 మొదలు 9.02 వరకు.

1974 వ సం. జూన్ 7 శుక్రవారం శుక్ర: బ. విదియ ఉ. 7.07, పూర్వషాడ రా. 3.40, వర్జ్యం: ప. 11.36 మొదలు 1.23 వరకు.


శ్రీవేంకట శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక


ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముం జెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బహుళ విదియ
గురువారం

## సమ్మె తరువాత

—:o:—

రైల్వేశాఖమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా తమ శాఖ ఉద్యోగులకి త్వరలో లభించబోయే అదనపు వేతనాల వివరాలని కొన్నిటిని వెల్లడించారు. వాటిని గురించి ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రులకి రాశారు. బోనసు, ప్రభుత్వరంగం ఉద్యోగులు కొందరి జీతాలతో సమానమయిన జీతాలు ఇవ్వటానికి వీలు కాదని ఆయన స్పష్టంగా చెప్పి వేశారు. రైల్వే కార్మిక నాయకుల ఇతర కోరికల విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని శ్రీ మిశ్రా అంటున్నారు. వేతనాల సంఘం సిఫార్సులతో బాటు అదనంగా ఖర్చు అయ్యే మొత్తం సుమారు రు. 190 కోట్లు ఉంటుందిట. పని చేసే కాలం, ఉద్యోగాలు స్థిరం కావటం మొదలయిన కోరికలకన్నా రైల్వే సిబ్బందికి సరసమయిన ధరలలో ఆహార ధాన్యాలు లభించాలన్న కోరికని అధికారులు ప్రత్యేకమయిన శ్రద్ధతో పరిశీలించటం గమనార్హం. రైల్వే ఉద్యోగులు అతి ముఖ్యమయిన విధులు నిర్వహిస్తున్నారు కనుక వారికి ప్రత్యేక సదుపాయాలు లభించటం న్యాయంగానే తోస్తుంది. దేశంలోని ఇతర కార్మికులు కూడా ఇటువంటి సౌకర్యాలని కోరకపోరు. అప్పుడు ప్రభుత్వం ఎటువంటి ధోరణిని ప్రకటిస్తుందో ఊహించటం కష్టం. ఏ విధంగా చూసినా రైల్వేలు భారతదేశంలోని ప్రభుత్వ సంస్థల కెల్లా పెద్దది. దీని మీద మూడవ పంచవర్ష ప్రణాళికలో రు. 400 కోట్లు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో రు. 900 కోట్లు పెట్టుబడి జరిగినప్పటికీ నష్టమే వస్తోంది. రైల్వేల నిర్వహణని జాగ్రత్తగా అనుశీలించి కావలసిన మార్పులు తీసుకురావటం చాలా అవసరం. అధికారంలో ఉన్నవారు ఈ అనుశీలన చెయ్యటానికి వెనుకాడరని ఆశించాలి. రైల్వే టిక్కెట్ల వెలలు తిరిగి పెరుగబోతున్నాయని వార్తలు వెలువడటం ఆశ్చర్యం కలిగించనవసరం లేదు.

# పాకిస్తాన్‌లో యురేనియం ఇంధనం తయారీ: కెనడా సహాయం

న్యూఢిల్లీ, జూన్ 5: పాకిస్తాన్‌కు తొలి అణువిద్యుత్ కేంద్రాన్ని నిర్మించి పెట్టిన కెనడా, యురేనియం ఇంధనం తయారీ కర్మాగారం స్థాపనకు పన్నీ లేకుండా 17 లక్షల డాలర్లను పాకిస్తాన్‌కు యివ్వడానికి యిటీవల సంసిద్ధత తెలిపింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం పై పాకిస్తాన్ సంతకం చెయ్యలేదు.

దేశపు అణుశక్తి అభివృద్ధి కార్యక్రమంలో ఒక ముఖ్యమైన మైలు రాయి అయిన ఈ కర్మాగారం కరాచీ సమీపాన గల కానూప్ రియాక్టర్ కోసం యింధనం కడ్డీలు తయారు చేస్తుంది.

కానూప్ రియాక్టర్‌కు ప్లుటోనియం ఉత్పత్తి చేసే శక్తి వున్నది.

కెనడా యిచ్చ జూపిన ఋణం కర్మాగార నిర్మాణానికి అవసరమైన విదేశీమారకద్రవ్యం అంతటినీ సమకూరుస్తుంది. ఈ కర్మాగారం నిర్మాణం పని ఈ వరకే ప్రారంభమైందని "న్యూక్లియర్ ఇంజనీరింగ్ ఇంటర్నేషనల్" ఏప్రిల్ సంచికలో తెలియజేయబడింది.

కొత్త కర్మాగారంలో ఉపయోగించే యురేనియంపై దేరాగాజీఖాన్‌లో పరిశోధన తీవ్రతరం చేయబడిందని ఆ పత్రిక తెలిపింది. కానూప్ కేంద్రం కన్నా నాలుగు రెట్లు పెద్దదైన రెండవ అణువిద్యుత్ కేంద్రాన్ని కరాచీలో నిర్మించడానికి పాకిస్తాన్ పథకం వేస్తున్నదని ఆ పత్రిక వెల్లడించింది. ప్లుటోనియం కర్మాగారం అభివృద్ధి గురించి అడిగిన ప్రశ్నలను పాక్ అణుశక్తి సంఘం అధిపతి మునీర్ అహ్మద్‌ఖాన్ జవాబివ్వకుండా దాటవేశారని ఆ పత్రిక తెలిపింది. అయితే అవసరమైన అన్నింటి పట్ల పూర్తి శ్రద్ధ చూపబడుతున్నదని ఆయన అన్నారు.

మునీర్‌ఖాన్ ఇంటర్వ్యూ భారత్ అణ్వస్త్ర పరీక్ష జరిపిన మే 18 కి ముందు యివ్వబడినట్టిది.

కానూప్ రియాక్టర్‌లో ఉప ఉత్పత్తిగా ప్లుటోనియం తయారవుతున్నప్పటికీ, దీని యోగించబడిన యింధనం కడ్డీల నుంచి ప్లుటోనియంను విడదీసే సదుపాయం ప్రస్తుతం పాకిస్తాన్‌లో లేదు.

పాకిస్తాన్ అణుశక్తి కార్యక్రమాన్ని ఈ సంవత్సరారంభంలో డాక్టర్ మునీర్‌ఖాన్ ప్రకటించారు. దాని ప్రకారం వచ్చే 17 సంవత్సరాలలో పాకిస్తాన్‌లో 15 అణువిద్యుత్ కేంద్రాలు నెలకొల్పాలని ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం అమలు జరిగితే 2000 సంవత్సరం నాటికి పాకిస్తాన్‌లో భారత్‌లో కన్నా ఎక్కువ అణువిద్యుత్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి.

## దక్షిణ మధ్యరైల్వేలో విదేయ ఉద్యోగులకు బహుమతులు

హైదరాబాద్, జూన్ 5 : రైల్వే సమ్మె సమయంలో విధులకు హాజరైన విదేయులైన ఉద్యోగుల సేవలకు తగు గుర్తింపు పుంటుందని రైల్వే మంత్రి యిచ్చిన హామీలకు అనుసరించి అట్టి ఉద్యోగులకు దక్షిణమధ్య రైల్వే నగదు బహుమతులను ప్రకటించింది.

సమ్మె కాలమంతా విధులకు హాజరైన ఉద్యోగులకు ఎడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అట్టి ఉద్యోగులలో ఎవరైన 1974 మే నుండి 1975 మే లోగా రిటైర్ కావలసి వుంటే వారికి సర్వీసు పొడిగింపు గూడా మంజూరు చేశారు.

## మేజిస్ట్రేట్ విచారణకు ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 : సచివాలయంలో న్యాయశాఖలో పనిచేస్తున్న శ్రీ జె. వెంకటేశ్వర్లు ఉదరంతాన్ని మేజిస్ట్రేట్‌చే విచారణ జరిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. జంటనగరాల స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ రామచంద్రరావు ఈ విచారణ జరుపుతారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు శాంతియుతంగా ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 5 : రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో, నిన్న 4 వ తేదీన ప్రారంభం అయిన ఇంటర్మీడియట్ పరీక్షలకి 73 వేల మందికిపైగా విద్యార్థులు హాజరయినారు. పరీక్ష హాళ్లలో విద్యార్థులు కాపీ కొట్టకుండా, అడుపుచేసే లక్ష్యంతో, ప్రభుత్వం "ఫ్లయింగ్ స్క్వాడ్"ని ఏర్పాటు చేసింది. ఎస్. ఎస్. సి. పరీక్షలు నిర్వహించిన సందర్భంలో కూడా, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ పనిచేసింది.

ఇంటర్మీడియట్ పరీక్షలలో, ఇన్‌విజిలేటర్‌లుగా పనిచేయబోమని, లోగడ గైకొన్న నిర్ణయాన్ని జూనియర్ కళాశాల లెక్చరర్‌లు ఉపసంహరించుకొన్నారు.

ప్రారంభం రోజున పరీక్షలు శాంతియుతంగా జరిగినట్లు తెలియుచున్నది.

సామూహికంగా కాపీలు జరగటాన్ని అరికట్టుటకు, ప్రభుత్వం ఫ్లయింగ్ స్క్వాడ్‌ని నియమించటం పట్ల తెలంగాణా ప్రభుత్వ జూనియరు కళాశాల అధ్యాపక సంఘం అధ్యక్షులు శ్రీ పి. నరసింహమూర్తి ఒక ప్రకటనలో, హర్షం వ్యక్తంచేశారు.

ఇన్‌విజిలేటర్‌ల యందు విశ్వాసం వుంచవలసిందిగాను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లో, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కంటే హెచ్చుస్థాయి ఆఫీసర్‌లు వుండేట్లుగాను చూడాల్సిందిగాను ప్రభుత్వానికి శ్రీ మూర్తి విజ్ఞప్తి చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 5 : జైరీ రివల్లిక్ విమాన సర్వీసులకు అవసరమైన నైపుణ్యం కలిగిన, విమానాశ్రయ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడంలో వహకరించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

# కాషియర్‌ను బెదిరించి రు. 1.63 లక్షలు దోపిడి

లూడియానా, జూన్ 5 : ముగ్గురు సాయుధదుండగులు నిన్న ఇచట జిల్లావిద్యాశాఖ కార్యాలయం కాషియర్‌ను రివాల్వరుతో బెదరించి 1.63 లక్షల రూపాయలను దోచుకున్నారు. అంతకుముందు కాషియర్ ఉపాధ్యాయుల జీతాలు యివ్వటానికై బ్యాంకు నుండి యీ పైకాన్ని తీసుకున్నాడు.

పోలీసుల కథనం ప్రకారం కాషియర్ డబ్బు తీసుకుని సైకిల్‌పై వస్తుండగా దుండగులు రివాల్వర్‌తో కాషియర్‌ను బెదరించి డబ్బు సంచిని లాక్కున్నారట. కాషియర్ వెంట ఒక నౌకరుకూడా వున్నాడు.

దుండగులు నల్లటికారులో వచ్చారు. చుట్టుప్రక్కలవారిని చెదరగొట్టటానికి వారు రివాల్వరుతో ఒకసారి గాలిలోకి పేల్చారట. వారు డబ్బుసంచిని తీసుకుని కారులో వెళ్ళిపోయారు.

దుండగులకై పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

## సుప్రీంకోర్టు అభిప్రాయం నేడే ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 5 : రాష్ట్రపతి ఎన్నికలు జరుగనున్నందున దీనిపై వచ్చిన వివాదంపై అభిప్రాయం చెప్పవలసిందిగా ప్రభుత్వం సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని కోరింది.

ఈ ప్రత్యేక ధర్మాసనం తన అభిప్రాయాన్ని నేడు ప్రకటించగలదని పేర్కొనబడింది.

గుజరాత్ శాసన సభ రద్దు అయినందున ఆగస్టు 24 వ తేదీలోగా రాష్ట్రపతి ఎన్నికలు జరుపవచ్చునా లేదా అన్న విషయంపై సలహా పూర్వకమైన అభిప్రాయం చెప్పాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

# ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యలు: కేంద్రం తీవ్రంగా యోచన

న్యూఢిల్లీ, జూన్ 5 : డబ్బు పంపిణీ, ప్రభుత్వ ఖర్చులో కోత, అదనపు నిధుల సమీకరణ, వినియోగం తగ్గింపు మొదలైన వాటితో సహా అనేక చర్యలను గైకొనడంద్వారా ద్రవ్యోల్బణ వ్యతిరేక కార్యక్రమాన్ని అమలు జరుపటానికి ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నది.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇటీవల రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ జగన్నాథన్‌తో జరిపిన సమావేశంలో ఋణవిధానంపై సమీక్ష జరిపారు. ప్రాధాన్యత రంగాలకు అవసరమైన ఋణాన్ని ఆపకుండానే మొత్తం మీద ఋణాలలో మంజూరును పరిమితం చేయాలని ప్రభుత్వం గట్టిగా నెబుతున్నది.

ద్రవ్యోల్బణంపై పోయిన నెలలో ప్రణాళికాసంఘం ఉన్నతస్థాయిలో జరిపిన చర్చల దృష్ట్యా వివిధ చర్యలను అమలు జరుపటానికి వివిధమంత్రిత్వ శాఖలనుండి ఎన్నుకొనబడిన సీనియర్ అధికారులు, ఆర్థికవేత్తల బృందం కేంద్రమంత్రివర్గ కార్యదర్శి అధ్యక్షతన సమావేశాలు జరుపుతున్నారు. వీరు రూపొందించే ప్రతిపాదనలను మొదట కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం చర్చజరుపుతుంది. ఆ తరువాత ఈ నెలాఖరుకు కేంద్ర మంత్రివర్గం పరిశీలిస్తుంది.

జీవిత వ్యయసూచిలో ఆహార ధాన్యాల ధరలు అత్యంత ముఖ్యమైనవని కాబట్టి, అక్రమ నిల్వలను వెలికితీసి బహిరంగ మార్కెటులో ఆహార ధాన్యాల ధరలను తగ్గుముఖం పట్టేటట్లు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

కొంతకాలం క్రితం 100 మంది ఆర్థిక వేత్తలు డబ్బు పంపిణీ గురించి సమర్పించిన నివేదికలోని కొన్ని అంశాలను ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తున్నది. బడ్జెటులో లోటును 125 కోట్లకు పరిమితం చేయటానికి ప్రభుత్వం కంకణం కట్టుకుని వున్నది. రాష్ట్రాలు సహాయంకోసరం చేస్తున్న విజ్ఞప్తుల విషయంలో కేంద్రం కటిన నైతికిని అనుసరిస్తున్నది.

కేంద్ర ఉద్యోగులకు త్వరత్వరగా కరువు భత్యం పెంచవలసి రావటం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదట. అదనపు కరువు భత్యం పెంచటంవలన ఎదురయ్యే ఖర్చులు కొంతతగ్గించుకొనటానికి ప్రభుత్వం కొన్ని మార్గాలు ఆలోచిస్తున్నది. ఎక్కువ జీతాలు వచ్చే ఉద్యోగులకు పెంచే కరువుభత్యాన్ని ప్రావిడెంట్ ఫండులో జమచేయాలన్న ఆలోచన గూడా వుంది.

## 70 హత్యలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

జైపూర్, జూన్ 5 : గత రెండు సంవత్సరాలలో పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లలో 70 హత్యలకు బాధ్యుడుగా పేర్కొనబడుతున్న గజహంతకుడు శంకరయ్య అనే వ్యక్తిని రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు.

ఈ శంకరయ్య రతన్‌లాల్ అనే పేరుతో రిజిస్టరుచేసుకొంటుండగా పంజాబ్‌లోని భాటిండాలో మొన్నటినిని పోలీసులు అరెస్టు చేశారు.

జైపూర్‌కు చెందిన ప్రత్యేక గూఢచారి బృందంవారు శంకరయ్యను గురించి ఇచ్చిన సమాచారంపై గంగానగర పోలీసులు అతనిని అరెస్టుచేశారు. అతణ్ణి గురించి ఇంకాదర్యాప్తు జరిపేందుకు జైపూర్, బికానీర్‌లనుంచి గూడ చారి విభాగం అధికారులు గంగానగర్‌వెళ్ళారు.

గంగానగర్ జిల్లాలోనే 40 హత్యలకు ఇతడు పాల్పడినట్టు ఆరోపించబడింది.

—:o:—

## అనుమాన పరిస్థితిలో కర్నూలు కోర్టు ఉద్యోగి మృతి

కర్నూలు, జూన్ 5 : కర్నూలుజిల్లా సెషన్స్‌కోర్టులో ప్రాసెస్ సెర్వరుగా పని చేస్తున్న జి. పాపయ్య అనే 26 సంవత్సరాల వ్యక్తి మృతిచెందుతూ నిన్న ఉదయం ఇక్కడ పోలీసులు కనుగొన్నారు. శవాన్నిపోస్ట్‌మార్టమ్‌కు పంపారు. పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.స్వ.వి.

## పాట్నాలో ప్రదర్శనకు సంఘర్షసమితిసన్నాహం

పాట్నా, జూన్ 5 : నేడు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌నాయకత్వాన జరుగనున్న ప్రదర్శన, పూర్వరంగపు సందర్భంగా సరిపడ్డ భద్రతాదళం, సెంట్రల్ రిజర్వు పోలీసులు, బీహార్ సైనిక పోలీసులను సన్నద్ధంచేశారు. వీరు నిన్న పాట్నాపురవీధులలో కవాతు జరిపారు.

బీహార్ శాసన సభ రద్దును కోరుతూ నేడు జరుప తలపెట్టిన ప్రదర్శనను గురించి వ్యాఖ్యానించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌ను కోరగా, "ఈ ప్రదర్శనను గురించి తాను భయపడడంలేదని, కాని దీనికి నాయకత్వం వహిస్తున్న శ్రీ జయప్రకాశ్ ఆలోచనను గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు.

ఇది ఇలా వుండగా నేటి ప్రదర్శనలో పాల్గొనేందుకు 50 వేల మంది విద్యార్థులు నిన్న సాయంత్రానికే ఇక్కడకు చేరుకున్నట్టు రాజ్యాంగ సంఘర్ష సమితివర్గాలవారు చెప్పారు.

రైళ్ళు, బస్సులు రద్దుకారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పూర్వరంగపుల్లో పాల్గొనేందుకు రాగోరే వేలాదిమంది రాలేక పోయారని సమితి వర్గాలవారన్నారు.

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఉపఎన్నికలో సి. పి. ఐ. గెలుపు

కలకత్తా, జూన్ 5 : ఎంటర్లా శాసన సభాస్థానానికి జరిగిన ఉప ఎన్నికలో సి. పి. ఐ. అభ్యర్థి శ్రీ సచీంద్రకుమార్‌ధర్ తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ శామసుల్‌హుడా పై 4017 వోట్ల తేడాతోగెలుపొందారు.

## "అదృష్టవంతుడు"

ఈ వ్యక్తిని గూర్చి ఎంతయినా వ్రాయొచ్చు. తనకున్న పని సాధించగల నేర్పరి. స్నేహంలో, పదవులతో పనులు చేయించుకోగల విద్వాంసుడు.

ఇతడు కన్నడంలో అగ్రగణ్యుడయిన చిత్రాలను తీశాడు. అక్కడ యీయనకు పెద్ద పేరు వచ్చింది. అక్కడొచ్చిన డబ్బుతో యిక్కడ కూడా ఆర్జించాలి అనే పట్టుదల ఎక్కువైంది. సమయం కోసం చేశాడు.

ఒకరోజు పుదయాన మన తారకరాముని యింటికెళ్లి "మీతో చిత్రం తీయాలని వుంది. కథ వింటారా" అని అడగడం జరిగింది.

తనను వెతుక్కుని వచ్చే వ్యక్తులకు అభయ హస్తం యిచ్చే స్వభావం వున్న శ్రీ ఎన్ ఆర్ కథను విని "ప్రాసెడ్" అన్నారు. తడి ఆనందానికి పట్ట పగ్గాలు లేవు. ఇతనికి నిర్మాణంలో తోడుగా వుండడానికి భక్త వత్సలం, రామచంద్రన్, సత్యనారాయణ ముందుకొచ్చారు. తత్ఫలితంగా ఆవిర్భవించిన సంస్థను రాజేశ్వరీ ఫైన్ ఆర్ట్స్ అని పేరు పెట్టారు. చిత్రానికి 'రాముని మించిన రాముడు' అనిపేరు పెట్టారు. ఇంతకీ యీ ఫోటోలో వున్న దర్శక, నిర్మాత పేరు గోపీనాథ్ అని ఆయనకు తెలియాలిగా.

## దినఫలం

6 6 1974 గురువారం
శక సం. 1896 జ్యేష్ఠ మాసం 16

★ మేషం: మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు.

★ వృషభం: మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు.ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

★ మిథునం : మీ ప్రయత్నాలు సఫలమై నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ కర్కాటకం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

★ సింహం : ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. పుత్రులతో ఆదాయం బాగుంటుంది.

★ కన్య : మీ పంచిలనమేమీకు యిబ్బందిని కలిగిస్తుంది.ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది.

★ తుల : మీకార్యక్రమాలు చురుకుగా సాగుతాయి.సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ వృశ్చికం : కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలువ వస్తువులు కొంటారు. రావలసిన డబ్బు అందుతుంది.

★ ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మకరం : అధిక వ్యయం జరుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ కుంభం : సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

★ మీనం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

— మ హే ష్.

# విప్లవ రచయితలపై కుట్రకేసు: పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ : సికింద్రాబాద్‌లోని 10వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎం.రాజయ్య నిన్న 'సికింద్రాబాద్ కుట్ర కేసులో' టి. మధుసూదనరావుతప్ప తక్కిన ముద్దాయిల తరపున దాఖల్ చేయబడిన బెయిల్ పిటిషన్‌పై వాదోపవాదాలను విన్నారు.

టి.మధుసూదనరావు తరపున దాఖల్ చేయబడిన బెయిల్ పిటిషన్‌పై వాదోపవాదాలను గత శనివారం మేజిస్ట్రేటు విన్నారు.

మొత్తం 11మంది ముద్దాయిలు ఆంధ్రప్రదేశ్ తరం జడీషియల్ రిమాండులో వున్నారు.

నిన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు ముద్దాయిల తరపున వాదిస్తూ,—అభిప్రాయాలను వెల్లడించి వాటిని యితరులకు తెలియజేయడం, సమావేశాలు జరుపడం, యితరులు అభిప్రాయాన్ని కోరడం, ప్రజల అభ్యున్నతి కోసం విమర్శించడం ప్రజాస్వామ్యంలో నేరం కాదన్నారు. అభిప్రాయాలు వెల్లడించడాన్ని నిషేధించడమనేది ప్రజాస్వామ్యం పునాదులనే నరికివేయడం తప్ప మరేమీ కాదన్నారు.

కేసులోగాని, హత్యకేసులోగాని పిటిషన్ దారులకు సంబంధములేదని శ్రీ వెంకటేశ్వర్లు వాదించారు. ఈ పిటిషన్‌దారులు ఏదేని సాక్ష్యమును లేకుండా చేసేందుకు లేదా బామీనా నుండి తప్పించుకుపారిపోవడానికి ప్రయత్నించే సమస్యే లేనప్పుడు వారిని జైలులో వుంచడంలో అర్థం లేదన్నారు.

